# DSC - 2008: సెకండరీ గ్రేడ్ టీచర్స్

## PREVIOUS PAPER

## PART – A

### GENERAL KNOWLEDGE

**1.** జులై 14, 2008న UNIDO (United Nations Industrial Development Organiation) విడుదల చేసిన రిపోర్టు ప్రకారం పారిశ్రామికాభివృద్ధి చెందిన దేశాలలో ప్రథమ స్థానంలో ఉన్న దేశం

1) జపాన్ 2) జర్మనీ 3) ఫిన్లాండ్ 4) సింగపూర్

**2.** ఇటీవల వన్యప్రాణి సంరక్షణపై అంతర్జాతీయ సమావేశం ఏ నగరంలో జరిగింది?

1) జెనీవా 2) బాన్ 3) మాడ్రిడ్ 4) లిస్బన్

**3.** 2008 సంవత్సరంలో రామన్ మెగసెసే అవార్డును ఏ రంగంలో కృషిచేసినందుకు ప్రకాష్ ఆమ్టే, మందాకిని ఆమ్టేలకు ప్రదానం చేశారు?

1) పబ్లిక్ సర్వీస్ 2) కమ్యూనిటీ లీడర్‌షిప్
3) ఎమర్జంట్ లీడర్‌షిప్ 4) గవర్నమెంట్ సర్వీస్

**4.** చంద్రయాన్ – 2 ప్రధాన లక్ష్యం

1) మానవుడిని చంద్రుని పైకి పంపడం
2) చంద్రుడి ఉపరితలాన్ని చిత్రీకరించడం
3) చంద్రుడిపై రసాయనిక పరీక్షలు, సహజవనరులను గుర్తించడం
4) చంద్రుడిపై జీవుల అన్వేషణ

**5.** జనవరి 23, 2004లో సుప్రీంకోర్టు ఇచ్చిన ప్రధాన రూలింగ్‌ను అనుసరించి జాతీయ పతాకావిష్కరణం రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ కింద పౌరుడి ప్రాథమిక హక్కుగా ప్రకటించారు?

1) ఆర్టికల్ 21 (1)(ఎ) 2) ఆర్టికల్ 19 (1)(ఎ)
3) ఆర్టికల్ 18 (2)(బి) 4) ఆర్టికల్ 16 (2)(బి)

**6.** కిందివాటిలో సరైంది ఏది?

| | రుతువు | ఇండియన్ క్యాలెండర్ ప్రకారం నెలలు | ఇంగ్లీషు క్యాలెండర్ ప్రకారం నెలలు |
|---|---|---|---|
| 1) | హేమంత | జ్యేష్ఠ – ఆషాఢ | మార్చి – ఏప్రిల్ |
| 2) | శరత్ | చైత్ర – వైశాఖ | జులై – ఆగస్టు |
| 3) | గ్రీష్మ | శ్రావణ – భాద్రపద | నవంబరు – డిసెంబరు |
| 4) | శిశిర | మాఘ – ఫాల్గుణ | జనవరి – ఫిబ్రవరి |

**7.** రద్దుచేసిన, తిరిగి పునరుద్ధరించిన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌ల మధ్య కాల వ్యవధి

1) 22 సంవత్సరాలు 2) 23 సంవత్సరాలు 3) 24 సంవత్సరాలు 4) 20 సంవత్సరాలు

**8.** ఆర్మీకి సంబంధించిన ఇన్‌ఫాంట్రీ పాఠశాలలు ఎక్కడ ఉన్నాయి?

1) వెల్లింగటన్ (Wellington), కిర్కీ (Kirkee)

2) వడోదర (Vadodara), సికింద్రాబాద్ (Secunderabad)

3) మాహో (Mahow), బెల్గాం (Belgaum)

4) డియోలాలి (Deolali) మాహో (Mahow)

**9.** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడానికి కేంద్ర న్యాయశాఖమంత్రి ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ

1) 108 2) 107 3) 106 4) 109

**10.** మన దేశంలో 21 ఆగస్టు, 2008న ఏ సంగీత విద్వాంసుని చిత్రంతో తపాలా బిళ్ళ విడుదలైంది?

1) ఉస్తాద్ అలీఖాన్ 2) పండిట్ రవిశంకర్

3) ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ 4) టి.ఎన్.శేషగోపాలన్

**11.** మాస్కోలో జరిగిన అంతర్జాతీయ పోటీలో ఒరిస్సాకు చెందిన సైకతశిల్పి సుదర్శన్ పట్నాయక్ రూపొందించిన ఏ సైకత శిల్పానికి 'గోల్డెన్ ఛాయిస్' అవార్డును గెలుపొందారు.

1) గ్లోబల్ పీస్ 2) గ్లోబల్ వార్మింగ్

3) సునామి 4) పాపులేషన్ ఎక్స్‌ప్లోజన్

**12.** ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషనర్‌గా నియమితులైన భారత సంతతి మహిళ

1) ప్రతిభా నాయర్ 2) ఉషానాయర్ 3) అంబుజం పిళ్ళై 4) నవనీతం పిళ్లై

**13.** ప్రస్తుతం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ కలిగి ఉన్న మూడు పరిశోధనా రియాక్టర్లు

1) అప్సర (Apsara), సిరుస్ (Cirus), గంగోత్రి (Gangotri)

2) అప్సర, ధ్రువ (Dhruva), గంగోత్రి

3) అప్సర, సిరుస్, ధ్రువ

4) సిరుస్, ధ్రువ, గంగోత్రి

**14.** అమ్నియో సెంటిసిస్ (Amnio centesis) ఒక –

1) గర్భ నిర్ధారణను తెలియజేసే పరీక్ష

2) మహిళ స్త్రీత్వం నిర్ధారణ పరీక్ష

3) మగవారి పురుషత్వం నిర్ధారణ పరీక్ష

4) గర్భస్థ శిశువులలో లింగనిర్ధారణ తెలియజేసే పరీక్ష

**15.** జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో అధికార భాష/లు

1) కశ్మీరీ 2) ఉర్దూ 3) కశ్మీరీ & ఉర్దూ 4) హిందీ

**16.** గోండుల నాట్యం

1) యక్షగానం 2) కోలాటం 3) కర్మ 4) భాంగ్రా

**17.** అరవింద అడిగ రాసిన ఏ పుస్తకానికి ప్రతిష్ఠాత్మకమైన మ్యాన్ బుకర్ ప్రైజ్ (Man Booker prize) వచ్చింది?

1) దిలైన్ ఆఫ్ బ్యూటీ 2) ది వైట్ టైగర్

3) ది గేదరింగ్ 4) ది రిమైన్స్ ఆఫ్ ది డే

**18.** జూన్ 8, 2008న జరిగిన 9వ 'ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ' కార్యక్రమంలో ఉత్తమ సహాయ నటి అవార్డును అందుకున్న నటి

1) కొంకణా సేన్ శర్మ 2) కరీనా కపూర్

3) ప్రియమణి 4) బిపాసా బసు

**19.** సూర్యకిరణాల శక్తిని పాక్షికంగా ఉపయోగించుకొని నడిచే మొట్టమొదటి ఓడ గ్రీన్‌షిప్ జలప్రవేశం చేసిన ప్రదేశం

1) ఆమ్‌స్టర్‌డామ్ 2) అమెరికాలోని న్యూయార్క్

3) పోర్చుగల్‌లోని లిస్బన్ 4) జపాన్‌లోని కోబ్

**20.** 2008 సంవత్సరానికి 'పద్మవిభూషణ్' పొందని వారు

1) విశ్వనాథన్ ఆనంద్ 2) ఇ. శ్రీధరన్

3) ఉస్తాద్ అసద్ అలీఖాన్ 4) రతన్ నావల్ టాటా

**21.** 'ఇందిరాగాంధీ రాష్ట్రీయ మానవ సంగ్రహాలయ' అనే సాంస్కృతిక సంస్థ ఉన్న నగరం

1) పట్నా 2) న్యూఢిల్లీ 3) లక్నో 4) భోపాల్

**22.** బిల్డ్ (Bild) అనే వార్తాపత్రిక ప్రచురించే దేశం

1) బంగ్లాదేశ్ 2) ఆస్ట్రేలియా 3) ఇండోనేషియా 4) జర్మనీ

**23.** భూమధ్యరేఖ వ్యాసార్ధం రమారమి... కిలోమీటర్లలో

1) 6377 2) 7736 3) 7377 4) 6773

**24.** బాంబరా (Bambara) భాష వాడుకలో ఉన్న దేశం

1) మాల్టా (Malta) 2) మాలి (Mali) 3) లావోస్ (Laos) 4) హైతీ (Haiti)

**25.** ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సెప్టెంబరు, 2008 రిపోర్టులో ఆసియా – పసిఫిక్ రీజియన్‌లో ఎక్కువమంది ప్రజలు ఏ వ్యాధి బారిన పడవచ్చని హెచ్చరించింది.

1) డెంగ్యూ 2) మలేరియా 3) బోదకాలు 4) మెదడువాపు

**26.** I.B.E.X. ను విస్తరించగా

1) Intelligence Bureau Extreme Operations

2) Interstellar Boundary Explorer Mission

3) Intercosmic Bang Experiment Mission

4) International Biological Xtrataterrestrial Exploration

**27.** G – 8 దేశ కూటమిలో సభ్యత్వం లేని దేశం

1) ఫ్రాన్స్ 2) జర్మనీ 3) ఇండియా 4) ఇటలీ

**28.** 13వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్

1) అనిల్ కకోద్కర్ 2) బి.కె. మిశ్రా 3) జి.సి. మల్హోత్రా 4) విజయ్ ఎల్. కేల్కర్

**29.** ఐస్‌లాండ్ దేశం పార్లమెంట్

1) డైట్ (Diet) 2) ఆల్ థింగ్ (Althing)

3) కాంగ్రెస్ (Congress) 4) కోర్ట్స్ (Cortes)

**30.** ఇంటర్‌పోల్ (Interpol) ప్రధాన కార్యాలయం ఏ నగరంలో ఉంది?

1) బ్రసెల్స్ (Brussels) – బెల్జియం

2) లైయొన్స్ (Lyons) – ఫ్రాన్స్

3) లైం (Lime) – పెరూ

4) మిన్స్క్(Minsk) – బెలారస్

**31.** కిందివాటిలో Humanitarian Law commissonగా దేన్ని పిలుస్తారు

1) రెడ్‌క్రాస్ 2) యునెస్కో

3) యూనిసెఫ్ 4) అంతర్జాతీయ న్యాయస్థానం

**32.** ZPG –ని విస్తరిస్తే

1) Zebra Population Growth 2) Zoological Performance Gravity

3) Zero Performance Gains 4) Zero Population Growth

**33.** ఇటీవల చెన్నైలో ముగిసిన 'ప్రవాసీ భారతీయ దివస్' ఎన్నోది?

1) నాలుగోది 2) ఏడోది 3) ఆరోది 4) మూడోది

**34.** చండీపూర్ –ఆన్–సీ (Chandipur–on–sea) నుంచి నవంబరు 12, 2008న పరీక్షించిన ఉపరితలం నుంచి ఉపరితలంపై 600 కి.మీ. రేంజిలో నున్న లక్ష్యాన్ని ఛేదించగల మిస్సైల్

1) కె – 15 2) అగ్ని – 5 3) శౌర్య 4) పృథ్వి – 3

**35.** ఆర్కిటెక్ ధృవ ప్రాంతంలోని మొదటి భారతీయ పరిశోధనా కేంద్రం

1) హిమాద్రి 2) గంగోత్రి 3) యమునోత్రి 4) శక్తి

**36.** మే, 2008లో మయన్మార్ దేశంలో ప్రళయం సృష్టించిన పెను తుపాను

1) నిషా 2) అయెషా 3) కత్రినా 4) నర్గీస్

**37.** కింది వాటిలో డిసెంబర్ 23 ప్రాధాన్యం

1) ప్రపంచ ఎయిడ్స్ దినం (World AIDS Day)

2) ప్రపంచ ఆహార దినం (World Food Day)

3) మానవ హక్కుల దినం (Human Rights Day)

4) కిసాన్ దివస్ (Farmer's Day)

**38.** 'గ్రానైట్ సిటీ'గా ప్రసిద్ధి చెందింది

1) అబెర్‌డీన్ (Aberdeen) – స్కాట్లాండ్ 2) ఫ్యూజియామ (Fujiyama) – జపాన్

3) క్విటో (Quito) – దక్షిణ అమెరికా 4) జైపూర్ (India) – ఇండియా

**39.** మన జాతీయ పక్షి నెమలి శాస్త్రీయ నామం

1) ఇకిస్ కారినేట (Echis carinata)

2) పావో క్రిస్టటస్ (Pavo cristatus)

3) బుంగారస్ ఫాసియేటస్ (Bungarus faciatus)

4) ఓఫియొఫెగస్ హెన్నా (OPhiophagus hanna)

**40.** ఎన్నికల ద్వారా ఇద్దరేసి ప్రతినిధులను మాత్రమే లోక్‌సభకు పంపే రాష్ట్రాలు

1) అరుణాచల్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ 2) నాగాలాండ్, మిజోరం

3) మణిపూర్, మిజోరం 4) అరుణాచల్‌ప్రదేశ్, గోవా

## PART – B

## GENERAL ENGLISH

**41.** The teacher said to Kamala, "How are you.?" Choose the correct form of reported speech

1) The teacher asked Kamala how she was.

2) The teacher asked Kamala that how she was.

3) The teacher asked Kamala how were you.

4) The teacher asked Kamala how was she.

**42.** 'My little sister... a beautiful dress on her birthday party'. Choose the correct phrasal verb.

1) put off 2) put up 3) put on 4) put in

**43.** Choose the correct form of leave – taking for the letter which you start address as "Dear Madam"

1) Yours lovingly 2) Yours affectionately

3) Yours faithfully 4) Yours obediently

**44.** Choose the polite form of invitation

1) Why don't you come to my party? 2) How about coming to my party?

3) Come to my party. 4) Could you please come to my party?

**45.** Choose the appropriate form of polite response to a telephone call.

1) Who is it? 2) May I know who is calling?

3) Who are you? 4) Who is calling?

**46.** 'Of all the metals.............. gold is the most precious'. Choose the correct article to complete the sentence if necessary.

1) a 2) an

3) the 4) no article required

**47.** 'The student leader gave a passionate speech and won the election in the college.'

The underlined word means

1) emotional 2) ambitious 3) encouraging 4) descriptive

**48.** 'I saw a................ cat in the kitchen'.

Choose the correct phrase to complete the sentence.

1) fat black big 2) big black fat 3) big fat black 4) black fat big

**49.** 'The play really made us................

Choose the correct word/ phrase to complete the sentence.

1) laughed 2) laughing 3) being laughed 4) laugh

**50.** "Lata and Prasanna were able to cross the road." This sentence explains

1) a past action 2) a past ability 3) a possibility 4) an obligation

**51.** 'Hari and Ravi... here for ten years.' Choose the correct verb form to complete the sentence.

1) lived 2) are living 3) have been living 4) live

**52.** "They are known................ -´’e honest'.

Choose the correct preposition

1) by 2) to 3) for 4) with

**53.** 'My room is <u>cosy</u>.'

The underlined word means

1) comfortable 2) cheap 3) expensive 4) horrible

**54.** 'If Raju had been honest..................'

Choose the correct answer to complete the sentence

1) he would had returned the money

2) he would return the money

3) he would have returned the money

4) he would has returned the money

**55.** 'How sweet the moonlight sleeps upon this bank!'

Change the sentence into an affirmative sentence.

1) The moonlight very sweetly sleeps upon this bank.

2) The moonlight very sweetly will sleep upon this bank

3) The moonlight very sweetly has slept upon this bank.

4) The moonlight very sweetly is sleeping upon this bank

**56.** "Mother.................." she cried, "come and pick this baby pumpkin from me".

Choose the correct punctuation mark.

1) comma 2) hyphen

3) colon 4) exclamation mark

**57.** 'Steela did not care him for his <u>farcical</u> allegation, which made him angry.'

The underlined word means

1) grave 2) ridiculous 3) serious 4) abnormal

www.eenadupratibha.net
www.eenadupratibha.net

**58.** "Are there <u>any</u> books on the shelf" The underlined word is

1) an adverb 2) a determiner 3) a preposition 4) a conjunction

**59.** 'Go to store, ..................?'

The correct question tag is

1) do you 2) did you 3) aren't you 4) won't you

**60.** Venu: .................... ?

Ravi: Until the end of next week. Choose the correct question form to complete the conversation.

1) How long have you been here for 2) How long are you here

3) How long are you here for 4) How long have you been here

**61.** The silent letter in the word 'should' is

1) h 2) *l* 3) s 4) d

**62.** 'Why did your brother write such a letter? The passive form of the given sentence is

1) Why was such a letter written to your brother?

2) Why did such a letter was written by your brother?

3) Such a letter was written by your brother why?

4) Why had your brother written such a letter?

**63.** <u>Would you</u> <u>follow me</u> <u>whereever</u> <u>I would go</u>?

A B C D

Choose the part of the sentence that has an error.

1) A 2) C 3) D 4) B

**64.** Some boys are atleast as industrious as Suresh. this sentence can be said as-

1) Suresh is more industrious than some other boys.

2) Suresh is the most industrious boy.

3) Some boys are the most industrious

4) Suresh is not more industrious than some other boys.

**(65 – 68) The following passage has four blanks.**

**Choose the suitable word for each blank to make the passage meaningful.**

An effective speech **...(65)** an attractive speech. It not only **...(66)** the audience but **...(67)** changes them. Worried audience become cheerful. Mild audience become wild. Sometimes listeners change **...(68)** faith as a result of an effective speech.

**65.** 1) has 2) is 3) had 4) was

**66.** 1) attract 2) attracted 3) attracts 4) attracting

**67.** 1) anytime 2) everytime 3) time to time 4) sometimes

**68.** 1) our 2) their 3) her 4) his

**(69 – 72): Read the following passage and answer the questions given here under.**

Snakes are wonderful creatures. They have no legs at all. Then how do they move about? They can crawl on their bellies. They have no ears either. Don't they listen to sound? You've seen a Cobra raise the front of its body, spreads its hood and its loudly swaying its body to the rhythm of the music of the charmer's pipe, haven't you? How then, can it dance to the charmer's tune? It is simple. The Cobra does not listen to the music. But it merely looks at the charmer's pipe and sways its body to the swinging of the pipe.

**69.** The pasage is about

1) the nature of snakes
2) the charmer's pipe.
3) the music of the charmer
4) snakes and their dance

**70.** Find the correct statement.

1) The charmer has to blow the pipe to make the snake dance.
2) The charmer has to use a long pipe to make the snake dance.
3) The charmer has to move the pipe to make the snake dance.
4) The snake has to hiss to make the charmer blow the pipe.

**71.** If the charmer stands still and blows the pipe

1) the snake will not dance.
2) the snake will listen to him.
3) the snake will enjoy the tune.
4) the snake will sway its body to the rhythm of the music.

**72.** The snakes are wonderful cretures because

1) They have no legs but still walk slowly on the ground.

2) They have no ears but still dance by the movement of the charmer's pipe

3) They enjoy by listening to the music.

4) It sways its body so as to bite the charmer.

## PART – C

## MATHEMATICS – CONTENT

**73.** ఒక విద్యార్థిని ఒక సంఖ్యను $\frac{8}{17}$ తో గుణించమంటే, పొరపాటున విద్యార్థి $\frac{8}{17}$ చే భాగించి సరైన జవాబుకన్నా 225 ఎక్కువ చెప్పింది. అయితే ఆ సంఖ్య

1) 361 2) 136 3) 550 4) 225

**74.** 0.2 (2x – 1) – 0.5 (3x – 1) = 0.4 అయితే x =

1) $-\frac{2}{11}$ 2) $-\frac{1}{11}$ 3) $\frac{1}{11}$ 4) $\frac{2}{11}$

**75.** ఒక రోడ్డు రోలర్ భూమి చుట్టుకొలత 4 మీ. దాని ఎత్తు 2 మీ. అది 28 చుట్లు తిరిగే లోపు చదునయ్యే దూరం

1) 7 మీ. 2) 56 మీ. 3) 112 మీ. 4) 14 మీ.

**76.** 50, 100 మధ్య గల మొత్తం ప్రధాన సంఖ్యల సంఖ్య

1) 11 2) 12 3) 15 4) 10

**77.** ఒక తరగతిలో నలుగురు బాలుర మొత్తం మార్కులు 262, ముగ్గురు బాలుర మొత్తం మార్కులు 175, ఐదుగురు బాలికల మొత్తం మార్కులు 235, అయితే మొత్తం విద్యార్థుల సరాసరి మార్కులు

1) 65 2) 75 3) 56 4) 57

**78.** ఒక విద్యార్థికి తెలుగులో 40%, గణితంలో 70%, విజ్ఞానశాస్త్రంలో 50%, సాంఘిక శాస్త్రంలో 20% మార్కులు వచ్చాయి. ఈ దత్తాంశాన్ని చూపే వృత్త రేఖాచిత్రంలో విజ్ఞానశాస్త్రం మార్కులకు సంబంధించిన సెక్టరు కోణం ఎంత?

1) 140° 2) 40° 3) 70° 4) 100°

**79.** సూచిక భిన్నం $\frac{1}{20,00,000}$ గా గీసిన పటంలో రెండు పట్టణాల మధ్య దూరం 15.4 సెం.మీ. అయితే ఆ రెండు పట్టణాల మధ్య నిజదూరం?

1) 298 కి.మీ. 2) 348 కి.మీ. 3) 308 కి.మీ. 4) 208 కి.మీ.

**80.** ఒక దీర్ఘ చతురస్రం పొడవు, వెడల్పునకు 2 రెట్లు. దీర్ఘ చతురస్రం చుట్టూ ముళ్ల కంచె వేసి, దీర్ఘ చతురస్రం మధ్యలో పొడవుకు సమాంతరంగా మరో ముళ్ల తీగ కంచె ఉంచి, దీర్ఘ చతురస్రాన్ని రెండు సమాన భాగాలు చేశారు. మొత్తం ముళ్ల తీగ కంచె పొడవు 80 సెం.మీ. అయితే దీర్ఘ చతురస్రం పొడవు?

1) 15 సెం.మీ. 2) 25 సెం.మీ. 3) 20 సెం.మీ. 4) 16 సెం.మీ.

**81.** $\dfrac{\sqrt{0.1296} \times \sqrt{0.1764}}{0.1512} =$

1) 3 2) 4 3) 1 4) 2

**82.** $(b^4 - 16) \div (b - 2) =$

1) $b^3 - 2b^2 + 4b - 8$ 2) $b^3 + 2b^2 - 4b + 8$

3) $b^3 + 2b^2 + 4b - 8$ 4) $b^3 + 2b^2 + 4b + 8$

**83.** 84 మీ. పొడవుగల ఒక గోడ కట్టడానికి 21 సెం.మీ., 10 సెం.మీ. కొలతలుగల ఇటుకలు వాడితే, ఆ గోడ కట్టడానికి అవసరమయ్యే ఇటుకల సంఖ్య?

1) 400 2) 840 3) 84 4) 4

**84.** పొడవులు 5 : 4 నిష్పత్తిలో, వెడల్పులు 2 : 3 నిష్పత్తిలో ఉన్న రెండు దీర్ఘ ఘనాల ఘనపరిమాణాలు సమానమైతే, వాటి ఎత్తుల నిష్పత్తి?

1) 4 : 2 2) 6 : 5 3) 5 : 3 4) 10 : 3

**85.** $a + 2\left[a + 2\{a + 2(a + 2a + 2)\}\right]$ విలువ ఎంత?

1) 24a + 8 2) 40 + 16a 3) 31a + 16 4) 13 + 14a

**86.** ఒక ముత్యాల హారంలోని ముత్యాలను 6 మంది పంచుకుంటే ఒకటి మిగిలింది. 7 గురు పంచుకున్నా ఒకటి మిగిలింది. ఎనిమిది మంది పంచుకున్నప్పటికీ ఒకటి మిగిలింది. అయితే ఆ హారంలోని ముత్యాల సంఖ్య?

1) 142 2) 151 3) 169 4) 168

**87.** కింది వాటిలో లీపు సంవత్సరం కానిది?

1) క్రీ.శ. 2000 2) క్రీ.శ. 2008 3) క్రీ.శ. 1900 4) క్రీ.శ. 1992

**88.** ఒక హాస్టల్‌లో $31\frac{1}{2}$ లీటర్ల పాలు కొంటారు. ప్రతి విద్యార్థికి $\frac{1}{16}$ లీటర్ల చొప్పున పాలు ఇస్తారు. అయితే ఆ హాస్టల్‌లోని విద్యార్థుల సంఖ్య?

1) 496 2) 63 3) 315 4) 504

**89.** ఒకడు 400 మామిడి పళ్ళను 100కు రూ. 80 వంతున కొన్నాడు. ఇందులో 10% పాడైపోగా, మిగిలిన వాటిని డజను రూ. 16కు అమ్మితే లాభశాతం?

1) 50 2) 40 3) 60 4) 30

**90.** $6\frac{1}{4}$ కి.గ్రా.ల్లో $\frac{3}{4}$ కి.గ్రా. విలువ శాతంలో?

1) 10 2) 12 3) 14 4) 24

**91.** $(2x + 10)^\circ$; $(x - 15)^\circ$; $(x + 5)^\circ$ ఒక త్రిభుజ కోణాలైతే ఆ కోణాలు వరుసగా?

1) $100^\circ, 30^\circ, 50^\circ$ 2) $35^\circ, 65^\circ, 80^\circ$

3) $45^\circ, 55^\circ, 80^\circ$ 4) $45^\circ, 30^\circ, 105^\circ$

**92.** ఒక రెండంకెల సంఖ్యలో ఒకట్ల స్థానంలోని అంకె, పదుల స్థానంలోని అంకె కంటే 5 ఎక్కువ. రెండు స్థానాల్లోని అంకెల మొత్తం, సంఖ్యలో $\frac{1}{3}$ వ వంతు అయితే ఆ సంఖ్య?

1) 27 2) 16 3) 38 4) 49

## PART – D

## GENERAL SCIENCE – CONTENT

**93.** భూమధ్యరేఖ వద్ద భూమి వ్యాసం కి.మీ.ల్లో?

1) 12,576 2) 12,657 3) 12,756 4) 12,765

**94.** నాలుగు రంధ్రాలున్న ఒక ప్లాస్టిక్ డబ్బాకు రబ్బరు బిరడాల ద్వారా మైనంతో అతికించిన గుండు పిన్నులున్న రాగి, ఇనుము, అల్యూమినియం, వెండి కడ్డీలను ఉంచి వేడి నీరు పోస్తే, ఆ కడ్డీలపై ఉన్న గుండుపిన్నులు పడే క్రమం?

1) రాగి, వెండి, అల్యూమినియం, ఇనుము 2) వెండి, రాగి, అల్యూమినియం, ఇనుము

3) వెండి, రాగి, ఇనుము, అల్యూమినియం 4) రాగి, వెండి, ఇనుము, అల్యూమినియం

**95.** 2000 గ్రాముల పండ్ల రసాన్ని నిల్వ చేయడానికి కలపదగిన పొటాసియం మెటా బై సల్ఫేట్ పరిమాణం.

1) 6 గ్రాములు 2) 12 గ్రాములు 3) 1.2 గ్రాములు 4) 2.4 గ్రాములు

**96.** నియమిత పరిధిలో చలించే అణువులు గల పదార్థానికి ఉదాహరణ?

1) ఆక్సిజన్ 2) క్లోరిన్ 3) నత్రజని 4) బ్రోమిన్

**97.** నీటి అధఃపీడన ప్రయోగంలో నీరు ఉన్న కొలజాడీలో బిళ్లతో మూసిన గొట్టంలో ప్రారంభంలో నీరు పోసినపుడు బిళ్ల పడలేదు. తర్వాత ఎక్కువ నీరు పోసినపుడు బిళ్ల కొలజాడీ నీటిలో పడిపోయింది. ప్రారంభంలో బిళ్ల పడకపోవటానికి కారణం?

1) ప్రారంభంలో గొట్టంలో నీటి అధఃపీడనం, కొలజాడీలో నీటి ఊర్ధ్వపీడనం కంటే ఎక్కువ.

2) ప్రారంభంలో గొట్టంలో నీటి అధఃపీడనం, కొలజాడీలో నీటి ఊర్ధ్వపీడనంతో సమానం.

3) ప్రారంభంలో గొట్టంలో నీటి అధఃపీడనం, కొలజాడీలో నీటి ఊర్ధ్వపీడనం కంటే తక్కువ.

4) కొలజాడీలో నీటి అధఃపీడనం, గొట్టం నీటి ఊర్ధ్వపీడనం కంటే ఎక్కువ.

**98.** సూర్యుడి చుట్టూ పరిభ్రమించే గ్రహాల్లో ద్రవ్యరాశిలో రెండోస్థానం ఉన్న గ్రహం, ఆత్మభ్రమణ కాలం అన్నింటి కంటే ఎక్కువ ఉన్న గ్రహం వరుసగా

1) బృహస్పతి, భూమి  2) బుధుడు, అంగారకుడు
3) శని, శుక్రుడు  4) నెప్ట్యూన్, యురేనస్

**99.** స్పేస్ ప్రోబ్ (SPACE PROBE) కి ఉదాహరణ.

1) పయొనీర్ – 10  2) ఆర్యభట్ట  3) భాస్కర – II  4) అట్లాంటిస్

**100.** సోడానీటిలో ఉండే ఆమ్లం.

1) ఎసిటికామ్లం  2) సిట్రికామ్లం  3) లాక్టిక్ ఆమ్లం  4) కార్బానికామ్లం

**101.** ఒక చదరపు మీటరు భూమి మీద ఉండే గాలి బరువు?

1) $10^4$ కి.గ్రా.  2) $10^2$ కి.గ్రా  3) $10^{-4}$ కి.గ్రా  4) $10^5$ కి.గ్రా.

**102.** 15.7 కాండిల్ పవర్ కల్గిన 8 విద్యుద్దీపాలను అమర్చిన గదిలో కాంతి తీవ్రత (అంతర్జాతీయ ప్రమాణాలు SIలో)

1) 10.7 లక్స్  2) 125.6 లక్స్  3) 125.6 ల్యూమెన్  4) 10 ల్యూమెన్

**103.** ఏ మూలక లోపం వల్ల మొక్కల ఆకుల్లో తెల్లని మచ్చలేర్పడి అవి పసుపు రంగులోకి మారి ముడతలు పడతాయి?

1) పొటాషియం  2) కాల్షియం  3) భాస్వరం  4) నత్రజని

**104.** x – అనే బాలిక అభ్యసిస్తుంది. జ్ఞాపకశక్తి ఎక్కువ. చక్కగా ఆలోచించి సరైన నిర్ణయాలు తీసుకుంటుంది. వీటన్నింటికి కారణమైనది.

1) అనుమస్తిష్కం  2) మజ్జాముఖం  3) మస్తిష్కం  4) వెన్నుపాము

**105.** 'సక్కస్ ఎంటరీకస్' అనేది ఒక?

1) జీర్ణరసం  2) ఎంజైమ్
3) గ్రంథి  4) ఆహారంలోని పదార్థం

**106.** ఊపిరితిత్తుల నుంచి గాలి బయటకు వచ్చే మార్గం

1) ఊపిరితిత్తుల్లోని వాయుగోణులు – సర్వపేటిక – శ్వాసనాళాలు – అంతర నాసికా రంధ్రాలు – బాహ్య నాసికా రంధ్రాలు

2) ఊపిరితిత్తుల్లోని వాయుగోణులు – అంతర నాసికా రంధ్రాలు – స్వరపేటిక – శ్వాసనాళాలు – బాహ్య నాసికా రంధ్రాలు

3) ఊపిరితిత్తుల్లోని వాయుగోణులు – శ్వాసనాళాలు – స్వరపేటిక – అంతర నాసికా రంధ్రాలు – బాహ్య నాసికా రంధ్రాలు

4) ఊపిరితిత్తుల్లోని వాయుగోణులు – అంతర నాసికా రంధ్రాలు – శ్వాసనాళం – స్వరపేటిక – బాహ్య నాసికా రంధ్రాలు

**107.** కింది పనుల్లో స్వతంత్ర నాడీ మండలం ఆధీనంలో జరిగే పని

1) పుస్తకం చదవడం
2) వ్యాయామం చేయడం
3) చెమట పట్టడం
4) మాట్లాడటం

**108.** ఈ జంతువులో స్త్రీ జీవి పొట్ట మీద ఉండే సంచిలో గుడ్లు పొదగబడి పిల్లలుగా మారతాయి.

1) స్పైనీ ఆంట్ ఈటర్
2) ఫ్లెమింగో పక్షి
3) కంగారూ
4) డక్ మిల్క్ ప్లాటిపస్

**109.** ఒక జంతువు జీవిత చరిత్రలో తల్లిని పోలని స్వేచ్ఛాజీవి దశ అనేక మార్పుల ద్వారా తల్లిని పోలిన జీవిగా ఏర్పడటం.

1) జీవిత చక్రం
2) సిండాభివృద్ధి
3) విభేదనం
4) రూపవిక్రియ

**110.** $CH_3COOCH_3 + H_2O \longrightarrow CH_3COOH + CH_3OH$ అనే సమీకరణం సూచించే రసాయనిక చర్య

1) రసాయనిక ఉభయవియోగం
2) రసాయనిక వియోగం
3) రసాయనిక సంయోగం
4) రసాయనిక స్థానభ్రంశం

**111.** అసంకల్పిత ప్రతీకార చర్యలో ప్రతిస్పందనలో భాగంగా ఉత్పత్తైన విద్యుత్ తరంగాలు

1) గ్రాహకాలు
2) ప్రచోదనాలు
3) క్షోభ్యత
4) స్పందనలు

**112.** ఒక వ్యక్తి పప్పు, అన్నం తిన్నాడు. పప్పు జీర్ణమయ్యే భాగాల వరుస

1) ముఖకుహరం–క్లోమం–కాలేయం
2) ఆహారవాహిక–పిత్తాశయం–పెద్దపేగు
3) జీర్ణాశయం–ఆంత్రమూలం–శేషాంత్రికం
4) ముఖకుహరం–కాలేయం–చిన్నపేగు

## PART – E

## SOCIAL STUDIES – CONTENT

**113.** గోదావరి నది పడమటి కనుమల్లో పుట్టినప్పటికీ తూర్పు దిశలో ప్రవహించి బంగాళాఖాతంలో కలవడానికి కారణం?

1) దక్కన్ పీఠభూమి ఎక్కువగా తూర్పు దిశకు వాలి ఉండడం.

2) దక్కన్ పీఠభూమి ఎక్కువగా ఉత్తరానికి వాలి ఉండడం.

3) దక్కన్ పీఠభూమి ఎక్కువగా పడమరకు వాలి ఉండడం.

4) దక్కన్ పీఠభూమి ఎక్కువగా దక్షిణానికి వాలి ఉండడం.

**114.** 4 నవంబర్, 1946లో ఆవిర్భవించిన ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సంస్థ?

1) ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ

2) ప్రపంచ ఆరోగ్య సంస్థ

3) ఐక్యరాజ్యసమితి విద్యావైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ

4) ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి

**115.** వడ్డీ రేటుకు, ద్రవ్య పరిమాణానికి మధ్య సంబంధం

1) ఒకదానికొకటి ఎల్లప్పుడూ స్థిరంగా ఉంటాయి

2) ఎలాంటి సంబంధం లేదు

3) ఒకదానికొకటి అనులోమానుపాతంలో ఉంటాయి

4) ఒకదానికొకటి విలోమానుపాతంలో ఉంటాయి

**116.** ఆరావళి పర్వతాలు ఏ రకానికి చెందినవి?

1) అవశిష్ట పర్వతాలు　　2) అగ్ని పర్వతాలు

3) ముడుత పర్వతాలు　　4) ఖండ పర్వతాలు

**117.** గుప్త సామ్రాజ్యానికి ఉజ్జయినిని రెండో రాజధానిగా చేసిన రాజు

1) సముద్రగుప్తుడు　　2) రెండో చంద్రగుప్త విక్రమాదిత్యుడు

3) మేఘవర్ణుడు　　4) మొదటి చంద్రగుప్త విక్రమాదిత్యుడు

**118.** భూమి ఉపరితలం నుంచి 70 కి.మీ. ఎత్తులో ప్రయాణిస్తున్న ఒక విమానం ఈ పొరలో ఉందని చెప్పొచ్చు.

1) ఐనో ఆవరణం　　2) ట్రోపో ఆవరణం　　3) స్ట్రాటో ఆవరణం　　4) శిలావరణం

**119.** నేరం రుజువైతే చట్టం ప్రకారం మరణశిక్ష విధించే అధికారం ఉన్న కోర్టు.

1) సబ్ కోర్టు　　2) మున్సిఫ్ కోర్టు　　3) మెజిస్ట్రేట్ కోర్టు　　4) జిల్లా సెషన్స్ కోర్టు

**120.** "నేను యాత్రికుడిని కాను, గాంధీగారు పుట్టిన భారతావనికి నా నివాళులు అర్పించడానికి వచ్చాను" అన్నవారు?

1) నెల్సన్ మండేలా
2) కోఫీ అన్నన్
3) రోసాపాక్
4) మార్టిన్ లూథర్‌కింగ్

**121.** ఎడారి లేని ఖండం

1) ఆసియా
2) ఐరోపా
3) ఆఫ్రికా
4) ఆస్ట్రేలియా

**122.** రెండు తెరచాపలు గల ఓడ బొమ్మతో నాణేలు ముద్రించిన రాజు?

1) శ్రీముఖుడు
2) గౌతమీపుత్ర శాతకర్ణి
3) యజ్ఞశ్రీ శాతకర్ణి
4) బాలశ్రీ శాతకర్ణి

**123.** వెంకటగిరి నేత చీరలు ఇతర ప్రాంతాలకు తరలిస్తే అధిక ధర లభిస్తుంది. ఇది ఏ రకమైన ప్రయోజనానికి ఉదాహరణ.

1) ఉత్పత్తి ప్రయోజనం
2) కాల ప్రయోజనం
3) అకార ప్రయోజనం
4) స్థల ప్రయోజనం

**124.** శ్రీకృష్ణ దేవరాయల కాలంలో విజయనగరాన్ని సందర్శించిన 'డోమింగ్ పెయిజ్' ఏ దేశానికి చెందిన వర్తకుడు?

1) ఇటలీ
2) ఫ్రెంచ్
3) ఇంగ్లాండ్
4) పోర్చుగీసు

**125.** ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రైవేటు ఆస్తిహక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుండి తొలగించారు?

1) 40వ సవరణ
2) 41వ సవరణ
3) 42వ సవరణ
4) 44వ సవరణ

**126.** ఆసియా ఖండం ఏ అక్షాంశాల మధ్య విస్తరించి ఉంది?

1) $10^\circ$ దక్షిణ అక్షాంశం, $60^\circ$ ఉత్తర అక్షాంశం
2) $10^\circ$ ఉత్తర అక్షాంశం, $80^\circ$ దక్షిణ అక్షాంశం
3) $10^\circ$ దక్షిణ అక్షాంశం, $80^\circ$ ఉత్తర అక్షాంశం
4) $15^\circ$ దక్షిణ అక్షాంశం, $70^\circ$ ఉత్తర అక్షాంశం

**127.** అక్బరు పంటలో పన్నుగా వసూలు చేసిన భాగం

1) $\frac{3}{4}$ వ వంతు
2) $\frac{1}{4}$ వ వంతు
3) $\frac{2}{5}$ వ వంతు
4) $\frac{1}{3}$ వ వంతు

**128.** 'మూక్ నాయక్' అనే పత్రికను ప్రారంభించినవారు?

1) కందుకూరి వీరేశలింగం
2) గోపాలకృష్ణ గోఖలే
3) బాల గంగాధర తిలక్
4) డా॥ బి.ఆర్. అంబేద్కర్

**129.** మానవ హక్కుల ప్రకటన ఎప్పుడు చేశారు.

1) 1946 అక్టోబర్ 24 2) 1948 డిసెంబర్ 10
3) 1948 నవంబర్ 30 4) 1946 డిసెంబర్ 10

**130.** టాస్మానియా ద్వీప ముఖ్య పట్టణం

1) ఎడిలైట్ 2) హాబర్ట్ 3) పెర్త్ 4) కాన్‌బెర్రా

**131.** మన జాతీయ ముద్రలో పీఠం అడుగు భాగంలో రాసిన 'సత్యమేవ జయతే' ఏ భాషలో ఉంది.

1) దేవనాగరి లిపి 2) ప్రాకృతం 3) హిందీ 4) పాళీ

**132.** భారతదేశ విస్తీర్ణంలో అడవుల శాతం?

1) 33% 2) 23% 3) 25% 4) 35%

## PART – F

## MATHEMATICS – METHODOLOGY

**133.** ప్రకృతి స్వభావాన్ని గణిత నియమాల ద్వారా తెలుసుకోవడం ఏ గణిత విలువను తెలియజేస్తుంది.

1) క్రమశిక్షణ విలువ 2) సిద్ధపరచే విలువ
3) సాంస్కృతిక విలువ 4) ప్రయోజన విలువ

**134.** విద్యార్థి పలు త్రిభుజాల కోణాలను ప్రయోగ పూర్వకంగా పరిశీలించి త్రిభుజంలోని కోణాల మొత్తం $180^\circ$ అని సాధారణీకరించిన తీరు?

1) స్వీకృతం ఆధారం 2) అధికారిక ఆదేశాల అంగీకారం
3) ఆగమన ఉపగమం 4) నిగమన ఉపగమం

**135.** జీన్‌పియాజే (Jean Piaget) ప్రకారం జ్ఞాన వికాసానికిగల దశల సంఖ్య?

1) 3 2) 4 3) 5 4) 2

**136.** 'ఏదైనా ఒక విషయంలోని సమస్యను మరొక విషయం సహాయంతో పరిష్కరించడమే సహసంబంధం' - అని నిర్వచించినవారు?

1) బ్రాడ్‌ఫోర్డ్ 2) హెర్బర్ట్ 3) కాంట్ 4) బెర్ట్‌లాట్

**137.** 'నిర్దేశిత ప్రత్యక్ష అనుభవ జ్ఞానం' ఒక ముఖ్య నియమంగా కలిగిన గణిత బోధనా పద్ధతి

1) నిగమన 2) ఆగమన 3) విశ్లేషణ 4) అన్వేషణ

**138.** డా॥ ఎడ్గార్‌డేల్ చూపించిన బోధనోపకరణాల అనుభవాల శంకువులో శీర్షభాగంలో ఉండే అనుభవాలు.

1) దృశ్య సంకేతాలు 2) శాబ్దిక సంకేతాలు 3) చలన చిత్రాలు 4) ప్రదర్శనా వస్తువులు

**139.** శిశు కేంద్రీకృత విద్యావిధానాన్ని ప్రోత్సహించిన విద్యావేత్త?

1) ఫ్రొబెల్ 3) ఫ్రాంక్లిన్ 3) బేకన్ 4) యంగ్

**140.** విద్యార్థులకు నిర్దిష్ట కాలపరిధిలో చతుర్విధ పరిక్రియలకు సంబంధించిన సమస్యలను సాధింపజేయడానికి ఒక పరీక్ష నిర్వహిస్తే ఆ పరీక్ష ముఖ్యోద్దేశం

1) విద్యార్థుల జ్ఞానాన్ని పరీక్షించడం

2) విద్యార్థుల గణన నైపుణ్యాలను పరీక్షించడం

3) విద్యార్థుల అవగాహనను పరీక్షించడం

4) విద్యార్థుల సహనాన్ని పరీక్షించడం

**141.** ప్రాథమిక పాఠశాల విద్యార్థి లాభ నష్టాల శీర్షిక బోధనలో వస్తువు కొన్న వెల, అమ్మకపు వెల, లాభనష్టాల మధ్య సంబంధాన్ని సాంకేతిక రూపంలో సూచించినట్లైతే, అతడికి ఏర్పడిన భావన ఈ కింది రకానికి చెందుతుంది.

1) సరళ 2) వియోజక 3) మూర్త 4) అమూర్త

**142.** కథల ద్వారా సంఖ్యామానాన్ని బోధిస్తే, అది ఈ రకమైన పద్ధతి

1) సమస్యా పరిష్కార 2) మాంటిస్సోరి

3) కిండర్‌గార్డెన్ 4) ప్రకల్పనా

**143.** విలోమానుపాతానికి సంబంధించిన నిత్య జీవిత సమస్యల సాధనకు తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఈ బోధనా పద్ధతిని పాటిస్తాడు.

1) సంశ్లేషణ 2) ఆగమన 3) నిగమన 4) విశ్లేషణ

**144.** బులెటిన్ బోర్డు ప్రయోజనం

1) గణిత ప్రక్రియలను వేగంగా, కచ్చితంగా ఉపయోగించడానికి అభ్యాసాన్నిస్తుంది.

2) జరిగిపోయిన అంశాలను పునశ్చరణ చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.

3) వైజ్ఞానిక వైఖరులు అభివృద్ధి చెందుతాయి.

4) అభ్యసనకు వాస్తవికతను జోడిస్తుంది.

**145.** విద్యార్థి తరగతి గదిలో నేర్చుకున్న వివిధ ఆకారాల వైశాల్య భావనల ఆధారంగా, తన ఇంటి స్థల వైశాల్యాన్ని గణించినట్లైతే, ఆ విద్యార్థి అభ్యసన ఫలితం కింది లక్ష్యాన్ని సూచిస్తుంది.

1) జ్ఞానం 2) అవగాహన 3 వినియోగం 4) నైపుణ్యం

**146.** విద్యా ప్రక్రియలో ప్రధానమైనవి.

1) అభ్యసనానుభవాలు 2) సామర్థ్యాలు

3) విద్యాలక్ష్యాలు 4) పాఠ్య పథకాలు

**147.** సంఖ్యా వ్యవస్థలో బోధనలో బజ్ ఆట ఉద్దేశ్యం

1) 10 వరకు సంఖ్యలను గుర్తించడం.

2) పెద్ద, చిన్న సంఖ్యలను గుర్తింపజేయడం.

3) సంఖ్యల కారణాంకాలు కనుక్కోవడం.

4) సంఖ్యలపై అవగాహన, సంకలనంపై అవగాహన కలుగజేయడం.

**148.** విద్యార్థులకు గణితం పట్ల అయిష్టత నివారణకు ఉపాధ్యాయుడు తీసుకొనవలసిన చర్య.

1) వృత్త్యంతర శిక్షణ ద్వారా గణిత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం.

2) తల్లిదండ్రులే బాధ్యత వహించి తగిన ఆసక్తులు పెంపొందించాలని సలహా ఇవ్వడం.

3) విద్యార్థుల అనువంశికత కారణమని సరిపుచ్చుకోవడం.

4) నిజ జీవితంలో గణిత అధ్యయన ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేయడం.

## PART – G

## GENERAL SCIENCE – METHODOLOGY

**149.** విద్యార్థులు తాము చేసే ప్రయోగాలకి కావలసిన పరికరాలను, వస్తు సామగ్రిని వారే తయారు చేసుకోవడాన్ని సూచించే విలువలు

1) క్రమశిక్షణ విలువలు   2) ఉపయోగిత విలువలు

3) సృజనాత్మక విలువలు   4) వృత్తిపర విలువలు

**150.** శాస్త్రీయ సూత్రాలు, సిద్ధాంతాలు, ధర్మాలు కనుక్కోవడానికి దోహదపడిన పద్ధతి.

1) ఆగమన   2) నిగమన   3) సర్పిల   4) ఏక కేంద్రీయ

**151.** యూనిట్ ప్రణాళిక తయారీకి ఆధారమైన సిద్ధాంతం

1) యత్న – దోష   2) అంతర్‌దృష్టి అభ్యసన

3) శాస్త్రీయ నిబంధనం   4) క్షేత్ర అభ్యసన సిద్ధాంతం

**152.** "విజ్ఞాన విస్ఫోటనం వల్ల అనూహ్యంగా వచ్చిన కొత్త పరిణామాలకు కరిక్యులమ్ అనుగుణంగా ఉండాలి' ' అని సూచించినవారు

1) సెకండరీ విద్యా కమిషన్

2) కొఠారి కమిషన్

3) ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

4) జాతీయ విద్యా విధానం – 1986

**153.** NCERT సూచించిన విజ్ఞానశాస్త్ర ప్రదర్శన లక్ష్యాలలో ఒకటి

1) సమకాలీన విషయాల గురించి విద్యార్థులు తెలుసుకోవడం

2) విజ్ఞానశాస్త్ర సమస్యలకు పరిష్కారాలు సూచించడం

3) సమాజంలో విద్యార్థుల పాత్రను తెలియజేయడం

4) విద్యావంతులైన, చురుకైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం

**154.** అభ్యసనలో ఉపాధ్యాయుడు కల్పించే కృత్యాలపరంగా ప్రాధాన్యత లేని కృత్య లక్షణం

1) బహుళ తరగతి బోధనకు అనువైనదిగా

2) విద్యార్థుల శారీరక, మానసిక ఒత్తిడులను పెంచేదిగా

3) ఆలోచనలు రేకెత్తించేదిగా

4) ఆసక్తి కలిగించేదిలా

**155.** మాపనం చేయదలచుకున్న విషయాన్ని మాపనం చేయగల నికష లక్షణం

1) విశ్వసనీయత 2) సప్రమాణత 3) ఆచరణ యోగ్యత 4) వ్యాపకత

**156.** ఒక పాఠశాలలో 7వ తరగతి విద్యార్థులకు 2వ యూనిట్ టెస్టులో సైన్స్ సబ్జెక్టులో సగటున 60 మార్కులు మాత్రమే వచ్చాయి. ఉపాధ్యాయుడు వారి పేపర్లను పరిశీలించగా "రసాయన చర్యల రకాలు, రసాయన సమీకరణాలు" పై ఇచ్చిన ప్రశ్నలు విద్యార్థులు ప్రయత్నించనట్లుగా తెలిసింది. దీనికి దోహదపడిన మూల్యాంకన

1) నిరంతర, సమగ్ర మూల్యాంకనం 2) లోప మూల్యాంకన

3) లోప నిర్ధారణ మూల్యాంకనం 4) రూపణ మూల్యాంకనం

**157.** Thurber and Collette ప్రకారం లక్ష్యాలు ఉండాల్సిన విధం

1) భూత, భవిష్యత్, వర్తమాన కాలాలకు సంబంధించినవై ఉండాలి

2) గత కాలానికి సంబంధించినవై ఉండాలి

3) భవిష్యత్ కాలానికి సంబంధించినవై ఉండాలి

4) వర్తమాన కాలానికి సంబంధించినవై ఉండాలి

**158.** అవగాహనలో ప్రవర్తనాత్మకమైన స్పష్టీకరణం 'ఎక్స్‌ట్రాపొలేషన్' (Extrapolation)కు ఉదాహరణ

1) కార్యకారణ సంబంధం తెలపడం

2) అన్వయం చేయడం, వర్ణించడం

3) పోల్చడం, తేడాలు తెలపడం

4) ఒక పరిష్కారం నుంచి మరో పరిష్కారానికి

**159.** సాధారణీకరణకు దారి తీసే విశ్లేషణ, సంశ్లేషణ వరుసగా

1) ఒక ప్రత్యేక అంశం నుంచి సామాన్య విషయాన్ని రాబట్టడం, ఒక సామాన్య విషయం నుంచి ప్రత్యేక అంశాన్ని నిర్ధారించడం

2) ఏకత్వం నుంచి భిన్నత్వానికి దారి తీసేదిగా

3) తెలిసిన విషయాల నుంచి తెలియని విషయాలకు అభ్యసన

4) అమూర్త భావన నుంచి మూర్త భావన పొందడం, మూర్త భావన నుంచి అమూర్త భావన పొందడం

**160.** L – అనే విద్యార్థికి మూఢనమ్మకాలపై విశ్వాసం లేదు. ఈ ప్రవర్తనకు దీనికి సంబంధించినది

1) ఆసక్తి 2) సామర్థ్యాలు 3) శాస్త్రీయ వైఖరి 4) ప్రశంసనీయత

**161.** వ్యవహారిక సత్తావాదాన్ని ఆధారంగా తీసుకుని రూపొందించిన బోధనా పద్ధతి

1) నియోజన పద్ధతి 2) ప్రకల్పన పద్ధతి 3) అన్వేషణ పద్ధతి 4) చారిత్రక పద్ధతి

**162.** ఉత్తమ అభ్యసన అనుభవ లక్షణం కానిది

1) ఆచరణాత్మకంగా ఉండాలి

2) విద్యార్థులందరికీ ఒకే రీతిలో ఉండాలి

3) నిర్దేశించిన విషయ విభాగానికి తగినట్లుగా ఉండాలి

4) అందుబాటులో ఉన్న వనరులతో సమకూర్చగలవై ఉండాలి

**163.** X అనే విద్యార్థి తాను తయారుచేసిన ప్రదర్శనా నమూనాలతో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నాడు. Y – అనే విద్యార్థి ఆ ప్రదర్శన CDని TV తెరపై చూశాడు. వారి అభ్యసనానుభవాలు

1) X, Y లది ప్రత్యక్ష అనుభవం

2) Y, Xలది పరోక్ష అనుభవం

3) Xది ప్రత్యక్ష అనుభవం, Yది పరోక్ష అనుభవం

4) Yది పరోక్ష అనుభవం, Xది ప్రత్యక్ష అనుభవం

**164.** ఈ అంశం పాఠ్యప్రణాళికను ప్రభావితం చేయదు

1) తల్లిదండ్రుల నిర్ణయాలు 2) పరిపాలన – పర్యవేక్షణ

3) పరీక్షలు – మూల్యాంకనం 4) మార్గదర్శకత్వం

## PART – H

## SOCIAL STUDIES METHODOLOGY

**165.** "ఆంధ్రప్రదేశ్ నేలలు" అనే పాఠం అభ్యసించిన తర్వాత ఎర్రనేలల్లో పండించే పంటలకు ఉదాహరణలిస్తే విద్యార్థిలో పెంపొందిన లక్ష్యం

1) వినియోగం  2) నైపుణ్యం  3) జ్ఞానం  4) అవగాహన

**166.** విద్యార్థులతో పంచదార ఫ్యాక్టరీని సందర్శింపజేయడం అనే ప్రక్రియ ఈ బోధనా పద్ధతిలో ఒక భాగం

1) చర్చా పద్ధతి  2) ప్రాజెక్టు పద్ధతి

3) సాంఘిక ఉద్గార పద్ధతి  4) సమస్యా పరిష్కార పద్ధతి

**167.** విలువల పంపిణీని చూపడానికి మిక్కిలి ఉపయోగకరమైన గ్రాఫ్

1) బార్ గ్రాఫ్  2) రేఖాచిత్ర గ్రాఫ్  3) పై గ్రాఫ్  4) సచిత్ర గ్రాఫ్

**168.** కిందివాటిలో 'నాటకీకరణ' ద్వారా బోధించడానికి అత్యంత అనువైన పాఠ్యాంశం

1) ఉత్తరాల బట్వాడా  2) మన దేశం  3) ఆకాశవాణి  4) వేములవాడ

**169.** జాతీయ సమైక్యతను పెంపొందించడానికి విద్యావ్యవస్థలో మార్పులు సూచించడానికి నియమించిన కమిటీ

1) ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ  2) యశ్‌పాల్ కమిటీ

3) గజేంద్ర ఘడ్కర్ కమిటీ  4) చటోపాధ్యాయ కమిటీ

**170.** హైదరాబాద్ వచ్చిన ఒక సందర్శకుడు 1 సెం.మీ. = 2 కి.మీ. స్కేలు కలిగిన హైదరాబాద్ సిటీ మ్యాప్‌ను చూడగా తానున్న సెంట్రల్ బస్‌స్టేషన్ 2వ సెం.మీ. వద్ద, వెళ్లాల్సిన శిల్పారామం 8వ సెం.మీ వద్ద ఉంది. అతడు ప్రయాణించాల్సిన దూరం (కి.మీ.లలో)

1) 12  2) 10  3) 12  4) 15

**171.** ఐక్యరాజ్యసమితి పిల్లల నిధి (UNICEF) సామర్థ్యాధార విద్యాప్రణాళిక నవీకరణ కార్యక్రమంలో పరిసరాల విజ్ఞానం – I కి సంబంధించి సూచించిన సామర్థ్యాల సంఖ్య

1) 10  2) 16  3) 8  4) 14

**172.** విషయ సామగ్రి సేకరణలో ద్వితీయ ఆకారానికి చెందినవి

1) నాణేలు  2) పత్రికలు  3) పాఠ్యపుస్తకాలు  4) దస్తావేజులు

**173.** 'స్వాతంత్ర్యోద్యమం' అనే పాఠ్యాంశ బోధనకు ఉపాధ్యాయుడు వినియోగించిన 'తోలు బొమ్మలు' అనేవి బోధనోపకరణాల్లో ఈ రకానికి చెందుతాయి?

1) ప్రక్షేపణ ఉపకరణాలు  2) త్రిమితీయ ఉపకరణాలు

3) గ్రాఫిక్ ఉపకరణాలు  4) శ్రవణోపకరణాలు

**174.** పిల్లల్లో ప్రత్యేక సామర్థ్యాలైన 'సహకార భావన'ను పరిశీలించి మదింపు చేయడానికి ఈ ఉపకరణం ఉపయోగపడుతుంది.

1) ప్రజ్ఞా పరీక్షలు
2) ఎనక్డోటల్ రికార్డు
3) ప్రోగ్రెస్ రికార్డు
4) రేటింగ్ స్కేలు

**175.** 5వ తరగతిలోని 'భూమధ్యరేఖా ప్రాంతం' అనే పాఠం విన్న విద్యార్థి ఆ ప్రాంతంలో ఉష్ణోగ్రత, వర్షపాతం అధికంగా ఉండటం వల్ల చెట్లు దట్టంగా పెరుగుతాయని సూత్రీకరిస్తాడు. ఇది ఈ లక్ష్యం సాధించడానికి సంబంధించింది

1) జ్ఞానం
2) అవగాహన
3) వినియోగం
4) నైపుణ్యం

**176.** మానవ వనరు ఒక ధనాత్మకమైందని, అమూల్యమైన జాతీయ వనరని, దాన్ని జాగరూకతతో చాలా సున్నితంగా మార్పుకు అనుగుణమైందిగా పోషించి అభివృద్ధి చేయాలని చెప్పింది

1) జాతీయ విద్యా సంఘం 1914
2) సెకండరీ విద్యా కమిషన్ 1952 – 53
3) కొఠారి కమిషన్ 1964
4) జాతీయ విద్యా విధానం 1986

**177.** 'స్త్రీల పట్ల గౌరవం పెంపొందించడం' అనేది ఈ లక్ష్య సాధనను సూచిస్తుంది

1) అభిరుచులు
2) వైఖరులు
3) వినియోగం
4) అవగాహన

**178.** పిల్లల మానసిక సమస్య విశ్లేషణకు E.K.Ericson ఉపయోగించిన పద్ధతి

1) మానసిక చికిత్స పద్ధతి
2) క్రీడా పద్ధతి
3) క్రీడా చికిత్సా పద్ధతి
4) శారీరక చికిత్సా పద్ధతి

**179.** సామర్థ్యాధార విద్యను విద్యా ప్రణాళికలో ప్రవేశపెట్టిన ఐక్యరాజ్యసమితి అంగం

1) WHO
2) UNO
3) UNESCO
4) UNICEF

**180.** ఫిల్ము స్ట్రిప్పులు, నమూనాలు వరుసగా

1) త్రిమితీయ, శ్రవణ ఉపకరణాలు
2) ప్రదర్శన, ప్రక్షేపణ ఉపకరణాలు
3) త్రిమితీయ, ప్రదర్శన ఉపకరణాలు
4) ప్రక్షేపణ, త్రిమితీయ ఉపకరణాలు

www.eenadupratibha.net

# ANSWERS

1-4; 2-?; 3-2; 4-3; 5-?; 6-4; 7-1; 8-3; 9-1; 10-3; 11-2; 12-4; 13-3; 14-4; 15-3; 16-3; 17-2; 18-1; 19-4; 20-3; 21-4; 22-4; 23-1; 24-2; 25-2; 26-4; 27-3; 28-4; 29-2; 30-2; 31-?; 32-4; 33-2; 34-3; 35-1; 36-4; 37-4; 38-1; 39-2; 40-4; 41-1; 42-3; 43-3; 44-4; 45-2; 46-4; 47-1; 48-3; 49-4; 50-2; 51-3; 52-2; 53-1; 54-3; 55-1; 56-4; 57-2; 58-2; 59-4; 60-2; 61-2; 62-1; 63-3; 64-4; 65-2; 66-3; 67-4; 68-2; 69-4; 70-3; 71-1; 72-2; 73-2; 74-2; 75-3; 76-4; 77-3; 78-4; 79-3; 80-3; 81-3; 82-4; 83-1; 84-2; 85-3; 86-3; 87-3; 88-4; 89-1; 90-2; 91-1; 92-1; 93-3; 94-3; 95-3; 96-4; 97-3; 98-3; 99-1; 100-4; 101-1; 102-3; 103-1; 104-3; 105-1; 106-3; 107-3; 108-1; 109-4; 110-1; 111-2; 112-3; 113-1; 114-3; 115-4; 116-1; 117-2; 118-3; 119-4; 120-4; 121-2; 122-3; 123-4; 124-4; 125-4; 126-3; 127-4; 128-4; 129-2; 130-2; 131-1; 132-2; 133-3; 134-3; 135-2; 136-1; 137-4; 138-2; 139-1; 140-2; 141-4; 142-3; 143-4; 144-3; 145-3; 146-3; 147-3; 148-4; 149-3; 150-1; 151-2; 152-2; 153-2; 154-2; 155-2; 156-4; 157-4; 158-1; 159-4; 160-3; 161-2; 162-2; 163-3; 164-1; 165-4; 166-2; 167-3; 168-1; 169-3; 170-1; 171-2; 172-4; 173-2; 174-4; 175-2; 176-4; 177-2; 178-3; 179-4; 180-4.

www.eenadupratibha.net